క్లుప్తంగా

శ్రీరాజరాజేశ్వరస్వామికి ఎమ్మెల్యే పూజలు



నర్సంపేట : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి స్వామి వారికి కోడె కట్టి మొక్కు చెల్లించారు. తొలుత ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు అర్చకులు వేద ఆశీర్వచం అందించి లడ్డూ ప్రసాదం అందజేశారు.

సన్మానం



సంగెం : ఎంపీడీఓల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కాసర్ల రవీందర్‌ను ఎంపీడీఓ కార్యాలయ ఉద్యోగులు సీనియర్ అసిస్టెంట్ పాల ఓంప్రకాశ్ ఆధ్వర్యంలో మంగళవారం శాలువా కప్పి పూలబొకే అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఓంప్రకాశ్ మాట్లాడారు. ఎంపీడీఓ రవీందర్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ రజిత, ఏపీఓ గణేశ్, సీఓలు విజయ్‌కుమార్, వివేక్, టెక్నికల్ అసిస్టెంట్లు రాజు, రమేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెరియార్ వర్ధంతి



వర్ధన్నపేట : పట్టణంలో సంఘ సంస్కర్త, ద్రావిడ ఉద్యమ నాయకుడు పెరియార్ రామస్వామి వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జక్కి శ్రీకాంత్ మాట్లాడారు. పెరియార్ రామస్వామి దక్షిణ భారతదేశంలోఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కుల విముక్తి కల్పించడానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌తో కలిసి పోరాడినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మిద్దెపాక రవీందర్, మరుపట్ల అంజయ్య, మామిండ్ల చెన్నయ్య, కంజర్ల మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ దృష్టికి సమస్యలు

దుగ్గొండి : మండలంలోని తొగర్రాయికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు నెల్లుట్ల సుమన్ ఆధ్వర్యంలో కళాకారులు తమ సమస్యలను చైర్మన్ వెన్నెల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు వారు చైర్మన్ వెన్నెలను మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పీఆర్‌సీ, ఉద్యోగ భద్రత, తదితర సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో కళాకారులు యోచన, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, బరిగెల రవీందర్, బాబు పాల్గొన్నారు.

పత్తి మిల్లులో అగ్నిప్రమాదం

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని గొర్రెకుంట ప్రగతి పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీనర్సింహదత్త జిన్నింగ్ మిల్లులో మంగళవారం ఉదయం స్వల్ప అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మిలుల్లో జిన్నింగ్ జరుగుతుండగా ట్రాక్టర్ ద్వారా ముడిపత్తిని మిషిన్ల వద్దకు చేర్చే క్రమంలో షార్ట్ సర్క్యూట్ చోటు చేసుకుని ప్రమాదం సంభవించింది. వరంగల్ అగ్నిమాపక శాఖ సిబ్బంది ఫైర్ ఇంజన్ సాయంతో మంటలు అదుపు చేశారు. ప్రమాదంలో పెద్దగా ఆస్తినష్టం వాటిల్లలేదని ఫైర్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఘటనా స్థలిని ఇన్‌స్పెక్టర్ మహేందర్ సందర్శించి పరిశీలించారు.

మహాసభను విజయవంతం చేయాలి

వర్ధన్నపేట : ఈనెల 30న నల్గొండలో నిర్వహించనున్న సీపీఐ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఆరెల్లి రవి కోరారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈనెల 30న నల్లగొండలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈనెల 26న గ్రామాల్లో పార్టీ జెండాలు ఎగరేయాలని సూచించారు. సమావేశంలో నాయకులు మునిగాల వేణు, గుడిశాల భిక్షపతి, నూనె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాన్ షాపులో చోరీ

వర్ధన్నపేట : పట్టణంలోని ఓ బార్ సమీపంలోని పాన్ షాపులో చోరీ జరిగింది, బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆదివారం రాత్రి సుమారు రూ.10 వేల విలువైన సిగరెట్లు, పాన్ సామగ్రి, వస్తువులు చోరీకి గురైనట్టు పేర్కొన్నారు. తాళాలు పగులగొట్టి తలుపులు తెరిచి చోరీకి పాల్పడ్డట్టు వివరించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నర్సంపేట : బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు



నర్సంపేట : మాంటిస్సోరి పాఠశాలలో..



క్రిస్మస్ వేడుకలు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, చెన్నారావుపేట, గీసుకొండ, నల్లబెల్లి, సంగెం, తదితర మండలాల్లో మంగళవారం మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. నర్సంపేటలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, అక్షర ద స్కూల్‌లో మంగళవారం మినీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ ముఖ్యఅతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు. విద్యార్థులు క్రిస్మస్ చరిత్ర వివరించేలా స్కిట్ ప్రదర్శించారు. 14వ వార్డు పరిధిలోని రామాలయం వీధిలో బిర్రు దేవేందర్ జ్ఞాపకార్థం భాగ్య, కుటుంబ సభ్యులు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మాంటిస్సోరి స్కూల్‌లో కరస్పాండెంట్ ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. చెన్నారావుపేట మండలంలోని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. రాత్రి సమయంలో ఆరాధనలు నిర్వహించి కేక్‌లు కట్ చేశారు. వర్ధన్నపేటలోని ఎస్‌వీసీజీఓ చర్చిలో పాస్టర్ ఇమ్మడి ఆంధ్రయ్య ఆధ్వర్యంలో గాయాల సుమన్ సతీమణి సజిత జ్ఞాపకార్థం వృద్ధులకు, వితంతువులకు గాయాల గ్రేసీ, చెల్సీ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. సంగెం మండలంలోని ముమ్మిడివరంలోని సిద్దార్థ స్కూల్‌లో క్రిస్మస్ ట్రీ ఏర్పాటు చేసి శాంతాక్లాస్‌తో బహుమతులు అందజేశారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని కారుణ్యజ్యోతి హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ మేరీ ఉషారాణి, కరస్పాండెంట్ మరియా దాసు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి కేక్ కట్ చేశారు.



వర్ధన్నపేట : చీరలు పంపిణీ చేస్తున్న పాస్టర్



సంగెం : వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు



నల్లబెల్లి : కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపాల్ మేరీ

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న శంకరయ్య, తదితరులు

నర్సంపేట : పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో అర్చకులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాముల అమృత శంకరయ్య, కార్తీక్ లత, విష్ణుప్రియ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ విశ్వనాథ్‌నాయక్, రాజు, శ్వేత, ప్రదీప్, ఎడ్లపల్లి స్రవంతి రమేశ్, ఎఫ్‌ఎంసీజీ డిస్ట్రిబ్యూటర్లు అయ్యప్పస్వామికి నైవేద్యం సమర్పించి అయ్యప్పస్వాములకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సురేశ్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, వంగేటి గోవర్ధన్, శ్రీరాముల శంకరయ్య, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, వజినేపల్లి శ్రీనివాస్, దొడ్డ వేణు, మల్యాల రాజు, భరత్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళకు చేయూత



పర్వతగిరి : మండలంలోని ఏనుగల్‌కు చెందిన మాసాని స్రవంతికి జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మినారాయణ చేయూత అందించారు. ఆయన అందించిన రూ.లక్ష సాయంతో స్రవంతి ఏర్పాటు చేసుకున్న కిరాణా షాపును ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. వ్యాపారంలో అభివృద్ధి సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

విశ్వవ్యాప్త జ్ఞానాన్ని అందించడమే లక్ష్యం

- ప్రొఫెసర్ డాక్టర్ అఖిహికో సుగియామా

నర్సంపేట రూరల్ : విద్యార్థులకు విశ్వవ్యాప్త విజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా ×ఎక్స్‌పర్ట్ టాక్₹ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జపాన్‌కు చెందిన టోక్యో మెట్రోపాలిటన్ యూనివర్సిటీ విజిటింగ్ ప్రొఫెసర్ డాక్టర్ అఖిహికో (కెన్) సుగియామా తెలిపారు. నర్సంపేట మండలంలోని లక్నేపల్లి శివారులోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో బిట్స్ చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిహికో (కెన్) సుగియామా హాజరై మాట్లాడారు. ప్రపంచస్థాయిలో సుమారు 40 ఏళ్ల అనుభవం కలిగిన టెలీ కమ్యూనికేషన్, సిగ్నల్ ప్రాసెసింగ్ నిపుణులు తొలిసారిగా ఆల్ సాలిడ్ స్టేట్ పోర్టబుల్ ఆడియో ప్లేయర్ వంటి వినూత్న ఆవిష్కరణలకు పునాది వేశారన్నారు. టెక్నికల్ రైటింగ్ పరిశోధన, అభివృద్ధి రంగాల్లో కీలకమని చెప్పారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఢిల్లీకి చెందిన ఐఈఈఈ విభాగం ఎస్ఎక్స్‌పీ సెమీ కండక్టర్ ప్రీతి యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ హరిహరన్, అకడమిక్ డీన్ నారాయణ, ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ అడ్వైజర్ సురేశ్, కౌన్సెలర్ మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో అవగాహనతో నేరాల నివారణ



నల్లబెల్లి : సీసీ కెమెరాల ఏర్పాటుతో ఉపయోగం, సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన పెంచుకుంటే నేరాల నివారణ సాధ్యమని ఎస్సై గోవర్ధన్ తెలిపారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. నేరాల నివారణకు ప్రజలు సహకరించాలని కోరారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా వ్యాపారస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ట్రెయినీ ఎస్సై పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఉంటాం

- ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవి

పర్వతగిరి : ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు అండగా ఉంటామని నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ కోఆర్డినేటర్ రవి తెలిపారు. మండలంలోని బట్టు తండాకు చెందిన విద్యార్థి బట్టు నిఖిల్ ఐఐటీ పరీక్షల కోసం ఆన్‌లైన్ కోచింగ్ తీసుకునేందుకు కంప్యూటర్ అందించి సహకరించాలని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సీనియర్ సైంటిస్ట్ మోహన్‌ను అభ్యర్థించారు. ఈ క్రమంలో మోహన్ చొరవ తీసుకోవడంతో దాత వాంకుడోతు రమేశ్ హనుమకొండలో మధ్యాహ్నం కంప్యూటర్‌తోపాటు నోటు బుక్స్, పెన్నులు మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా మంగళవారం అందజేశారు. అనంతరం దాత రమేశ్ మాట్లాడారు. త్వరలో ఎడ్యుకేషన్ సపోర్ట్‌గా స్మార్ట్ ఫోన్ కూడా అందజేస్తానని తెలిపారు. ఫౌండేషన్-సేవ సైనిక్ రవి మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన నిఖిల్‌కు తోడ్పాటు అందించడం ఆనందంగా ఉందన్నారు. నిఖిల్ మాట్లాడుతూ భవిష్యత్‌లో తాను సైతం పేదలకు అండగా ఉంటానని చెప్పారు. ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు అందిస్తామని చెప్పారు.



నిఖిల్‌కు కంప్యూటర్ అందజేస్తున్న రవి, తదితరులు

భూమి పత్రాలు తప్పనిసరి

దుగ్గొండి : ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు వచ్చే సిబ్బందికి దరఖాస్తుదారులు ఇంటి పన్ను రశీదు లేదా కరెంట్ బిల్లు లేదా భూమికి సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా చూపించాలని ఎంపీడీఓ అరుంధతి, ఎంపీఓ శ్రీధర్‌గౌడ్ కోరారు. మండలంలోని దేశాయిపల్లి, శివాజీనగర్, రేకంపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన సర్వేను వారు పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రజని, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో పాలకులు విఫలం

- ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి రవి

నర్సంపేట : ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తెలిపారు. పట్టణంలోని ఓంకార్ భవన్‌లో మహ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి రవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఓట్లు, సీట్లు అధికారం కోసమే అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక విస్మరించారని మండిపడ్డారు. అరకొరగా హామీలను అమలు చేసి ప్రచార ఆర్భాటం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అదాని లాంటి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలను రూపొందిస్తూ శ్రామికులపై నియంతృత్వంగా నిర్బంధాన్ని ప్రయోగిస్తుండగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ వైఫల్యాలను బూచిగా చూపించి ప్రజాసమస్యలను విస్మరిస్తోందని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాపోరాటాలు నిర్మించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ మాట్లాడుతూ చారిత్రాత్మకమైన వరంగల్ జిల్లా పాలకుల వైఫల్యంతో వెనుకబడిపోయిందని ఆందోళన వెలిబుచ్చారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రణాళికాయుతంగా ఉద్యమించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా పోరాడాలని కోరారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి, మంద రవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా నాయకులు కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, నాగెల్లి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమసిన ఎస్‌ఆర్ బుక్కు వివాదం

రాయపర్తి : ఉపాధ్యాయుడి సర్వీస్‌కు సంబంధించిన (ఎస్‌ఆర్) బుక్కు గల్లంతైన వివాదం సమసింది. వివరాలిలా.. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఉపాధ్యాయుడు దేవీప్రసాద్‌కు చెందిన ఎస్‌ఆర్ బుక్కు కొద్ది నెలల క్రితం గల్లంతయ్యింది. ఈ విషయమై రెగ్యులర్ జూనియర్ అసిస్టెంట్, తాత్కాలిక ఉద్యోగి నడుమ చోటు చేసుకున్న వివాదం పోలీస్‌స్టేషన్ వరకు చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉపాధ్యాయుడు దేవీప్రసాద్‌కు చెందిన ఎస్‌ఆర్‌ను వరంగల్ జీఆర్పీ పోలీసులు గుర్తించి ఆయనకు మంగళవారం అందజేశారు.

కొనుగోలు కేంద్రాల్లో దోపిడీని నివారించాలి

చెన్నారావుపేట : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దోపిడీని నివారించాలని మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్ కోరారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలోని బృందం స్థానిక డిప్యూటీ తహసీల్దార్ రజనికి మంగళవారం వినతిపత్రం అందజేసింది. అనంతరం విజేందర్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో దళారులు ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నారని తెలిపారు. రైతుల నుంచి క్వింటా ధాన్యంలో 6 కిలోలు దోచుకుంటున్నారని చెప్పారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు విచారణ చేపట్టి దోపిడీని అరికట్టాలని కోరారు.

'నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి'

సంగెం : రైతులకు నష్టం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్ కోరారు. మండలంలోని కుంటపల్లిలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కోసం చట్టం చేయకుండా కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేలా చట్టాలను రూపొందిస్తోందంటూ కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. నష్టదాయక చట్టాల రద్దుకు ఉద్యమించిన రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గోనె రాంచందర్, రౌతు శ్రీనివాస్, జక్క అశోక్, మల్లయ్య, రాగి రవి, రేణుక, సోమిడి రవి, లచ్చయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వీహబ్ పోస్టుల భర్తీలో

గోల్‌మాల్ వాస్తవమే..

- ముందే చెప్పిన సాక్షి



సాక్షి

'వీ హబ్' ఉద్యోగాల్లో గోల్‌మాల్!

2023 జూలై 22న ప్రచురితమైన సాక్షి కథనం

కాజీపేట సెంటర్ : జిల్లా సంక్షేమ శాఖలో కొత్త మిషన్ శక్తి పథకం కింద డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్‌కు సంబంధించిన కాంట్రాక్ట్ ఉద్యోగ నియామకాల్లో గోల్‌మాల్ జరిగినట్లు రుజువైంది. నాటి డీడబ్ల్యూఓ(జిల్లా సంక్షేమాధికారి) అర్హులకు అన్యాయం చేసి తనకు అనుకూలమైన అభ్యర్థులకు కనీసం సర్టిఫికెట్స్ పరిశీలించకుండా అదే కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అవకాశం ఇచ్చారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇదే విషయంపై కొంత మంది అభ్యర్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దత్తత కోరుకునే తల్లిదండ్రులను ఇబ్బందులు పెడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఈ నియామకాలపై విచారణ చేపట్టిన ఆర్డీడీ ఎటూతేల్చలేదు. దీంతో పోలీస్ ఇంటలిజెన్స్ అధికారులు విచారణ చేపట్టి ఇటీవలనే నివేదిక అందజేశారు. ఈ విషయంపై మంగళవారం డీడబ్ల్యూఓ రాజమణిని వివరణ కోరగా.. స్పెషలిస్టు ఇన్ ఫైనాన్స్ లిటరసీ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగి సుజాతది నకిలీ పీజీ సర్టిఫికెట్ అని రిపోర్టు వచ్చిందన్నారు. అయితే సుజాత రిపోర్టు గురించి ముందే గ్రహించిన సుజాత తన ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లడం కొసమెరుపు. దీంతోపాటు గతంలో దత్తత విషయంలో నిబంధనలు పాటించని అధికారిపై విచారణ జరిగిందని నివేదికలు ఉన్నతాధికారులకు పంపించామని వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు.

నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి

- జిల్లా వైద్యాధికారి సాంబశివరావు



రిజిస్టర్లను పరిశీలిస్తున్న సాంబశివరావు

పర్వతగిరి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు సూచించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు, మందులు, వైద్య పరికరాలను పరిశీలించి ప్రజలకు అందించాల్సిన సేవలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చలికాలంలో చిన్న పిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ముక్కు కారడం, ఆస్తమా, శ్వాసకోశ వ్యాధులు, గుండెనొప్పి, చర్మ సంబంధిత వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చిన్న పిల్లలు, వృద్ధులు స్వెటర్స్, గ్లౌజులు, దుప్పట్లు నిండుగా కప్పుకొని చలి నుంచి రక్షణ పొందాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు అందించాలన్నారు సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేయించి తగిన చికిత్స అందించాలని సూచించారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మోహన్‌సింగ్, పీహెచ్‌సీ డాక్టర్ ఉదయ్‌రాజ్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, పీహెచ్‌ఎన్ నిర్మల, ఫార్మసిస్ట్ రాజేందర్, ఆరోగ్య పర్యవేక్షకురాలు వసంత, ఎన్‌సీడీ విభాగం స్టాఫ్ నర్స్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా పథకాల అమలు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

రాయపర్తి : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పేదలకు రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్టు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో 45 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం ఆమె అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, తదితర పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం, పంట రుణాల మాఫీ, తదితర పథకాలను పారదర్శకంగా అందజేస్తున్న ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పెరికేడు గ్రామాన్ని మండలంగా చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్, ఏఓ వీరభద్రం, ఇల్లంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సాయిలు, యాదగిరి, బండి కుమార్, వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వీరప్రకాశ్



సర్వే చేస్తున్నఅధికారులు

నర్సంపేట : పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాశ్ తెలిపారు. పట్టణంలోని 24వ వార్డులో మంగళవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తామని నమ్మించి పదేళ్లు మోసపూరిత పాలన సాగించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తుందన్నారు. ఇంటి నిర్మాణానికి ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు, బీసీ, ఇతరులకు రూ.5 లక్షలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్వే అధికారి భారతి, తదితరులు పాల్గొన్నారు.

'మాజీ ప్రజాప్రతినిధులకు పెన్షన్ ఇవ్వాలి'

నల్లబెల్లి : ఎన్నికల హామీలో భాగంగా స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ అందించాలని మాజీ ఎంపీపీ బానోత్ సారంగపాణి కోరారు. మండలంలోని నాగరాజుపల్లిలోని మద్దిమేడారం ఆలయ ఆవరణలో 2014–19 పదవీ కాలానికి సంబంధించిన మండల ప్రజాపరిషత్ పాలకవర్గ సభ్యుల సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడారు. మాజీ ప్రజాప్రతినిధుల సంక్షేమానికి రూ.500 కోట్లతో నిధి ఏర్పాటు చేయాలని, కుటుంబాలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించాలని కోరారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ చెట్టుపల్లి మురళీధర్, వైస్ ఎంపీపీ పాలెపు రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీలు నానబోయిన రాజారాం, నూటెంకి సూరయ్య, పాడ్యా భద్రు, మాలోత్ సంధ్యారాణి, కళావతి, నానబోయిన విజయ, బొమ్మకంటి రేణుక, గడ్డమీది సృజన, కూస సుగుణ, తదితరులు పాల్గొన్నారు.



నాటి ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

చెన్నారావుపేట : మండలంలోని జల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 1999–2000 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు మంగళవారం సమ్మేళనం నిర్వహించారు. నాటి విద్యార్థులు కలుసుకుని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనంద డోలికల్లో తేలియాడారు. తోటి మిత్రులకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. తమకు విద్యాబోధన అందించిన ప్రొన్సిస్ వీరయ్య చౌదరి, నిరంజన్ కుమార్, పరమేశ్వర్, సోమేశ్వర్, ధన్‌సింగ్, నర్సింహారెడ్డి, సంజీవ్‌కుమార్‌లను ఘనంగా సన్మానించారు. పూర్వవిద్యార్థులు జ్ఞానేశ్వర్, వెంకటేశ్వర్లు, యాకయ్య, రవికుమార్, రామకృష్ణ, సతీశ్, మమత, సుజాత, నవత, భద్రమ్మ, యాక లక్ష్మి, రజిత, అనిత, శ్రీలత పాల్గొన్నారు.